ప్రజా సమస్యల పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని పోలవరం నియోజక వర్గ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పేర్కొన్నారు. మండలంలో కన్నాయి గూడెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి బాలరాజు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 175 కు 175 స్థానాలను అందించడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంజిమల రామారావు, సర్పంచ్ పసుపులేటి రాంబాబు, మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ, ఎంపీటీసీ గంట శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ తానేటి రాజు, కైకవరపు గోపి, కో ఆప్షన్ సభ్యులు ఎస్. కే. బాజీ, కొల్లూరు సత్తిబాబు, నాగు, వైసిపి నాయకులు కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వీర సింహారెడ్డి విజయోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కైకలూరు : మండలంలోని కైకలూరు మాగంటి సినిమాస్ లో కలిదిండి మండల యన్.టి.ఆర్ యువసేన అధ్యక్షులు దాసరి క్రాంతి ఆధ్వర్యంలో " వీర సింహరెడ్డి " విజయోత్సవ వేడుకలు లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ టిడిపి కన్వీనర్ జయమంగళ వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, నియోజకవర్గ ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వీరాబత్తిన సుధ,కలిదిండి మండల టిడిపి యస్.సి సెల్ అధ్యక్షులు కురేళ్ళ ఏడుకొండలు,కూర్మ నవీన్, నియోజకవర్గ నందమూరి అభిమాన సంఘ నాయకులు జక్కా సత్యనారాయణ,తలారి సిద్దు,ఆకునూరి సంగీతరావు, భాషా,బందెల రమేష్,బొడ్డు వినయ్, పోతురాజు సామ్యేల్,మెరుగు సన్నీ,లేళ్ళ సుబ్బారావు,నందమాల సతీష్,దాసరి బెనర్జీ,ఈదా దుర్గారావు,వల్లే ఆశీర్వాదం,గొల్ల యోబు,సుంకర మధు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి,సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర- పోడూరు : మన సంస్కృతి,సంప్రదాయాలను విద్యార్థులకు తెలియచెప్పాలని పాలకొల్లు రూరల్ సీఐ కొండవీటి శ్రీనివాస్ అన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గుమ్మ లూరులోని మండల పరిషత్ ప్రాథమిక ప్రధాన పాఠశాలలోప్రధానోపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్య కుమార్ నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలలో సీఐ శ్రీనివాస్ ,పోడూరు యస్ ఐ వై.నాగలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల సమాహారమైన సంక్రాంతి పండుగను ఆనంద సంతోషాలతో జరుపుకోవాలని సీఐ అన్నారు. యస్.ఐ నాగలక్ష్మి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన భోగిమంటను వెలిగించారు.అనంతరం విద్యార్థినులు వేసిన రంగవల్లులను, నృత్యాలను, విద్యార్థులు వేసిన సంక్రాంతి విచిత్ర వేషధారణలను తిలకించి అభినందించారు. హెచ్.యం సూర్య కుమార్ మాట్లాడుతూ సంక్రాంతికి శోభనుకూర్చే రంగవల్లులు మనసులోని ఊహలకు రూపమిస్తూ రూపొందించడం వల్ల ముగ్గులు వేసే వారిలో సృజనాత్మకత పెంపొందుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల సోనియా రాణి,ఉపాధ్యాయు రాలు పీటర్సన్ శాంతాగ్రేస్, వై.యస్.ఆర్.సి.పి నాయకుడు గొట్టుముక్కల రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌కు రూ.1 లక్షా 67వేల విరాళం

విశాలాంధ్ర - భీమవరం : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పశ్చిమ గోదావరి సిబ్బంది రెడ్ క్రాస్ సంస్థకు రూ.1 లక్ష67 వేలను విరాళంగా అందచేశారు. గురు వారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ మొత్తాన్ని డ్వామా పి.డి ఎస్ టివి రాజేశ్వరరావు, సిబ్బందితో కలిసి కలెక్టర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ చైర్మన్ బద్దిరి రాజుకు అందచేశారు.ఈ సందర్భంగా ఎక్కువ విరాళాలు సేకరించిన డ్వామా ఎపిడి వి.విజయలక్ష్మి, ఐసి కె.శ్రీనివాస్, ఎఫ్.ఎ యుగ లక్ష్మీ, కాళ్ళ, భీమవరం,తాడేపల్లి గూడెం, అత్తిలి మండలాల సిబ్బందిని అభినందిస్తూ వారికి మొక్కలను బహుకరించారు. ఉద్యోగులు వారి విధులతో పాటు చేస్తున్న ఈ విధమైన సేవాకార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని తెలియచేస్తూ పీడీ డ్వామా ను అభినందించారు.

యువ గళాన్ని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టబోయే యువగళం యాత్రకు రాష్ట్రంలో ఉన్న మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు. ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావడానికి గల కారణం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అని తెలిపారు. ఈ నెల 27వ తేదీన లోకేష్ చేపట్టబోయే 400 రోజులు,4 వేల కిలోమీటర్ల పాదయాత్రను టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి రమ్య, మహిళ నాయకులు పాల్గొన్నారు.

వివేకానందుని బోధనలు మార్గదర్శకం కావాలి

విశాలాంధ్ర-మండవల్లి: యువతరం చేతిలోనే దేశభవిత ముడిపడి ఉందని వివేకానందుని బోధనలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకం కావాలని సామాజిక కార్యకర్త లావేటి వీర శివాజీ అన్నారు.గురువారం వివేకానందుని జయంతి సందర్భంగా చింతపాడు సెంటర్‌లోని వివేకానందుని విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా శివాజీ మాట్లాడుతూ యువతరం శక్తి, మేదస్సు బంగారు భారతావని ఏర్పాటుకు తోడ్పడతాయన్నారు. కార్యక్రమంలోగ్రామపెద్దలు పాల్గొన్నారు. మండవల్లి ఇండియన్‌బ్యాంక్ ఆవరణలోను వివేకానందుని జయంతిని నిర్వహించి చిత్రపటానికి పలువురు వక్తలు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో బ్యాంక్‌మేనేజరు బి.దుర్గారావు,ఐక్యవేదిక నాయకులు భాస్కరరావు, లైబ్రేరియన్ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

విశాలాంధ్ర - గణపవరం: స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని గణపవరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దండు వెంకట రామరాజు (అర్ధవరం రాము) అన్నారు. గురువారం గణపవరం మండలం సరిపల్లి గ్రామ పంచాయితీ వద్ద స్వామి వివేకానంద జయంతి యువజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దండు రాము, గణపవరం మండల సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షురాలు చనుమూరి లక్ష్మి భవాని, శివ ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు దగ్గు నాగేంద్ర వర ప్రసాద్, గ్రామ పంచాయితీ కార్యదర్శి దైవాల రామాంజనేయులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామపంచాయితీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాత్రల మాంత్రికుడు ఎల్లప్రగడ

విశాలాంధ్ర - గణపవరం : మానవజాతి సుఖ సంతోషాల్ని జీవన గమ్యంగా మలుసుకుని మాత్రల మాంత్రికుడిగా ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన ఎల్లాప్రగడ సుబ్బారావు అని పి.ఎం.పి అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ ఆర్ కే పరమేశ్వర్లు అన్నారు. గురువారం గణపవరం మండల పీఎంపీ యూనిట్ ఆధ్వర్యంలో ఎల్లాప్రగడ సుబ్బారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి ఎం పి మండల అధ్యక్షులు మండా సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు నిడమర్తి జయ సూర్య, యు శివ శ్రీనివాసరావు, కె అప్పారావు, ఎండి మస్తాన్ వలి, పి ఎం పి సభ్యులు పాల్గొన్నారు.

చింతలపూడి ఎత్తిపోతలను గాలికి వదిలేశారు

విశాలాంధ్ర - చాట్రాయి : లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని గాలికి వదిలేసారని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నిప్పులు జరిగారు. గురువారం మండలంలో చీపురుగూడెం గ్రామంలో వద్ద చింతలపూడి ఎత్తిపోతల పథకం రెండవ దశ అక్విడేట్ పై టిడిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉమా మాట్లాడుతూ చింతలపూడి ఎత్తి పోతలపథకం 68.32శాతం పూర్తయ్యిందని ఆధారాలను చూపించారు.రూ.4వేల 1 కోట్ల ఖర్చయ్యిందన్నారు.33 మండలాలకు సాగునీరు తాగునీరుకు అవసరమైన జీవనాడి లాంటి ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. చింతలపూడి మాజీ శాసనసభ్యులు గంటా మురళి మాట్లాడుతూ తాను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు 2007-200 8 కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి మెట్ట ప్రాంతంలో సాగునీటి సమస్యను వివరించగా ఎత్తి పోతలపథకం మొదటి దశ మంజూరు చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు పాలన కాలంలో దానిని సాగర్ జలాలకు అనుసంధానం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. నూజి వీడు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రంగాలలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతుందన్నారు. తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ చాట్రాయి మండలంలో అనేక గ్రామాలకు సాగునీటి సౌకర్యం కోసం రూపొందించిన పిట్టల వారి గూడెం ఎత్తిపోతల పథకాన్ని పూర్తిగా రద్దు చేశారన్నారు. జిల్లా అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతు ద్రోహ పాలన సాగుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొట్టు రామచంద్రరావు, చెరుకూరి రాజేశ్వరరావు ,పుల్లయ్య, ఆళ్ల గోపాలకృష్ణ, మాజీ ఎంపీపీ కందుల కృష్ణ, పుచ్చకాయల నోబుల్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, తెలుగు రైతు జిల్లా మహిళా కార్యదర్శి మాదాసు చంద్రకళ , వెల్దిరాజా, మందలపు జగదీష్, మంచినపూర్ణ చంద్రరావు, యర్రోజు రాంప్రసాద్, పరసా శ్రీను, కంచర్ల హనుమంతరావు ,తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య ఒలింపియాడ్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - ఏలూరు : స్థానిక విద్యానగర్ శ్రీ చైతన్య ఒలింపియాడ్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించినట్లు పాఠశాల ఏవో ఎం. ప్రవీణ్ తెలిపారు. ఈ సంబరాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఎంసి మాజీ చైర్మన్ మంచెం మైబాబు మాట్లాడుతూ తెలుగువారి పండుగలో సంక్రాంతి ముఖ్యమైన పండుగ అన్నారు. రైతులు పాడిపంటలతో సంతోషానికి ప్రత్యేకగా బంధుమిత్రులతో ఆనందంగా 3 రోజులపాటు సాంప్రదాయం ఉట్టిపడే విధంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా మనసులోని చెడును తగలబెట్టడానికి ప్రత్యేకగా భోగిమంటలు వేశారు. ముగ్గుల పోటీలు, బొమ్మల కొలువు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రీజనల్ ఇంచార్జ్ పార్థసారథి, రీజనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ ఉదయభాస్కర్, డీన్ లక్ష్మణ్ కుమార్, సి బ్యాచ్ ఇంచార్జ్ వర్మ, ప్రైమరీ ఇన్‌చార్జి శిరీష,ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి ఝాన్సీ లక్ష్మీబాయి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

లయన్ ఇంటర్నేషనల్ క్లబ్‌లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర- తణుకు : రాష్ట్ర వీవర్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, లయన్ వావిలాల సరళాదేవి లయన్ వెంకట రమేష్ దంప తుల ఆధ్వర్యంలో తణుకు లయన్స్ ఇంటర్నే షనల్ క్లబ్ లో సంక్రాంతి సంబరాలు లయన్స్ క్లబ్ జిల్లా కల్చరల్ యాక్టివిటీ చైర్మన్ గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 17 సంవత్సరాల నుండి పురాతన కాలం నుండి భారత సంస్కృతి అనుసరించి, సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి సంవత్సరం కాలేజీ, స్కూళ్లను దత్తత చేసుకుని విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి సంబరాలను వారికి మన సంక్రాంతి కార్యక్రమాలను అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా చిన్నారులకు భోగి పళ్ళు పిండి వంటల పోటీలు, ముగ్గుల పోటీలు, గాలిపటాల పోటీలు, మెహందీ పోటీలు, తెలుగమ్మాయి తెలుగబ్బాయి కాంటెస్ట్ వంటి కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కారుమూరి మాట్లాడుతూ సంస్కృతి పరిరక్షణకు సంక్రాంతి సంబరాలు చేస్తున్న సరళదేవిని అభినందించారు. కనుమరుగవుతున్న హరిదాసు, జోడెద్దుల బండి వంటివి పిల్లలకు చూపిస్తూ వారు తర్వాత తమ పిల్లలకు చెబుతారని ఇటువంటివే భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు, గవర్నర్ పంకజాక్షన్ మాట్లాడుతూ సరళాదేవి వంటి మహిళలు అరుదుగా ఉంటారని, సంప్రదాయాల పరిరక్షణకై ఆమె చొరవ శ్లాఘనీయమన్నారు. పలు పోటీల్లో విజేతలకు గొబ్బెమ్మలు, బొమ్మల కొలువులు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సెకండ్ వైస్ గవర్నర్ కాకరాల వేణుబాబు, దామెర్ స్వర్ణ క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ సూరిబాబు, సెక్రెటరీ సుంకవల్లి చిరంజీవి కుమారి, తణుకు క్లబ్ ప్రెసిడెంట్ నాగూర్, సెక్రటరీ నాగరాజ్, మారుతి కాలేజి చైర్మన్, ప్రిన్సిపాల్, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర - ఏలూరు : స్థానిక బాలాజీ నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో ప్రధానో పాధ్యా యులు మంత్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా 7వ డివిజన్ కార్పొరేటర్ పిల్లంగోళ్ళ శ్రీదేవి పాల్గొన్నారు. భోగి మంటలతో వేడుకలను ప్రారంభిం చారు. చిన్నారులకు భోగి పళ్ళు పోశారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ సంక్రాంతి అంటే కొత్త దానానికి ప్రతీక అన్నారు. ఆవు పేడతో తయారు చేసే గొబ్బెమ్మల వలన ఈ కాలంలో వచ్చే క్రిమి కీటకాలు నిర్మూలింపబడతాయని తెలిపారు. మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ నేటి తరంలో ఆచార సంప్రదాయాలను పండుగల విశిష్టతలను తెలిపారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ వేడుకలలో డీన్ సుధాకర్, ప్రైమరీ ఇన్చార్జి స్వాతి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి జ్యోతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర -భీమవరం: ఫిబ్రవరి 23, 24, 25, 26 తేదీల్లో హైదరా బాద్‌లో జరిగే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 19వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఫార్వార్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి లంక కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా జనరల్ బాడీ సమావేశం కనుమూరి వెంకటపతిరాజు అధ్యక్షతన గురువారం భీమవరంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మహాసభలకు 29 రాష్ట్రాల నుండి 580 మంది ప్రతినిధులు హాజరవుతారని ఈ మహాసభల్లో వామపక్ష, కమ్యూనిస్టు పార్టీల జాతీయ ప్రధాన కార్యదర్శులు సౌహార్ద సందేశాలు ఇస్తారని పేర్కొన్నారు. 35 దేశాల ప్రతినిధులు సౌహార్ద సందేశాలు అందిస్తారని తెలిపారు. అతిథులుగా ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీ కామ్రేడ్ దేవవ్రత విశ్వాస్, ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ కార్యదర్శి జ్యోతి రంజన్ మహాపాత్ర హాజరై తమ అమూల్యమైన సందేశాలందిస్తారని తెలిపారు.

యువజన దినోత్సవం

విశాలాంధ్ర- ఏలూరు : స్వామి వివేకానంద జయంతి పురస్కరించు కొని జిల్లా స్థాయి జాతీయ యువజనోత్సవంస్థానిక సెట్ వెల్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్ర పటానికి సెట్ వెల్ మేనేజర్ పి.వి.యస్.సత్యనారాయణ, పర్యాటక శాఖ మేనేజర్ పట్టాభి రామన్న పూలమాల వేసి నివాళులర్పించారు.జిల్లా స్థాయి జాతీయ యువజనదినోత్సవం సందర్భంగా ఇటీవల వేగవరం హేలాపురి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో నిర్వహించిన వక్తృత్వ , వ్యాసరచన , డిబేట్ , క్విజ్ , పోటీల్లో ప్రథమ , ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు సర్టిఫికేట్ తో పాటు మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సెట్ వెల్ మేనేజర్ పి.వి.యస్.సత్యనారాయణ తదితరులుపాల్గొన్నారు.

మహనీయుడు స్వామి వివేకానంద

విశాలాంధ్ర-అనపర్తి: భారత దేశం విశ్వ గురువుగా అవతరిస్తుందన్న భవిష్యత్ విజయం పై అపరిమితమైన నమ్మకం కలిగి అందుకు అనుసరించవలసిన మార్గమేమిటో స్పష్టంగా తెలిసిన విశ్వవిజేత, మహోన్నతమైన వ్యక్తిత్వం గల మహనీయుడు స్వామి వివేకానంద అని హైకోర్టు సీనియర్ న్యాయవాది నల్లమిల్లి శివారెడ్డి అన్నారు.గురువారం స్థానిక శ్రీ వివేకానంద సెంటర్లో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. వివేకానందవిగ్రహానికి అతిథులు పుష్పాలు సమర్పించగా అనంతరం సమితి ఆధ్వర్యంలో మిఠాయి పంచారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని, వేదాంతాన్ని,భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి (బుల్లి తమ్ము),తేతలి సుందర రామారెడ్డి, కార్యదర్శులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి సత్తి రెడ్డి,మల్లిడి శ్రీనివాసరెడ్డి (లెఫ్ట్),మల్లిడి సురేంద్రరెడ్డి, రామకృష్ణ మిషన్ సభ్యులు ఎం దుర్గాప్రసాద్, ఇంకా సమితి సభ్యులు, నల్లమిల్లి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భాష్యంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - దేవరపల్లి: భాష్యం స్కూల్ లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు. సంప్రదాయ వస్త్రాలను ధరించి గొబ్బెమ్మల పాటలు, హరిదాసు సంకీర్తనలతో భోగిమంటల వెలుగుల్లో ఆనందం గా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చాంప్స్ ప్రిన్సిపల్ షబానా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

వివేకానందుడి జయంతి

విశాలాంధ్ర - దేవరపల్లి: యర్నగూడెం లోని పార్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో భారతదేశ యుగ పురుషుడు స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. సామాజిక విశ్లేషకులు, కాలమిస్ట్ సుంకవల్లి సత్తిరాజు, పార్ ఇండియా ప్రతినిధి సోమిశెట్టి వెంకట్రావు లు వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భారత దేశ కీర్తి ప్రతిష్టలు పెంచిన వివేకానందుడు

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రపంచంలోనే భారత దేశ కీర్తి ప్రతిష్టలను పెంచిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుడని ఆలమూరు మండలం జొన్నాడ మాజీ సర్పంచ్ ద్వారంపూడి అప్పారెడ్డి అన్నారు. స్వామి వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకొని ఆలమూరు మండలం జొన్నాడ చెరువుగట్టు వద్ద గల వైయస్సార్ జంక్షన్‌లో దొరబాబు యువశక్తి సంఘం ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహానికి సంఘం అధ్యక్షుడు నల్లమిల్లి రామారెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి యువజనోత్సవాలను ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన సభలో అప్పారెడ్డి మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని కృషి పట్టుదలతో లక్ష్యాలను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టా శ్రీనివాసు, దొరబాబు యువశక్తి సంఘం అధ్యక్షుడు నల్లమిల్లి రామారెడ్డి, గొలుగూరి సూరెడ్డి, కర్రి గంగిరెడ్డి, తాడి చిన్న రాము, మేడపాటి వెంకట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత వివేకానంద అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : యువత స్వామి వివేకానంద అడుగుజాడలలో పయనించాలని స్వామి వివేకానంద సేవా సంఘం జిల్లా అధ్యక్షులు చెరుకువాడ అప్పల రామకృష్ణ వర్మ పేర్కొన్నారు.స్వామి వివేకానంద సేవ సంఘం ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం సుబ్బారావు పేట 7వ వార్డు స్వామి వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద స్వామి 161జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మాణిక్యాలరావు,పేరిచర్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు పేరిచర్ల మురళి కృష్ణంరాజుతాతా శ్రీనివాసరావు ,గురజాడ ఆనంద్ కుమార్, బత్తుల ప్రసాదు,ఉద్దరాజు విశ్వం రాజు, జనార్దన్ రాజు, కుచ్చెర్ల పాటి శ్రీనివాసరాజు, పాటే కోటేశ్వరరావు, బత్తుల ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

విశాలాంధ్ర-టి నరసాపురం : భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని విజన్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రధానోపాధ్యాయులు పురం శ్రీనివాస్ అన్నారు. స్థానిక విజన్ ఇంగ్లీష్ మీడియం స్కూలులో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముత్యాల ముగ్గుల పోటీలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండి సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల, పాటల, ముగ్గుల పోటీలను నిర్వహించడం వలన వారిలోని సృజనాత్మక శక్తి సామర్థ్యాలు, కళా నైపుణ్యాలు వెలికితీయవచ్చునని తెలిపారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చేబోలు శ్రీమన్నారాయణ, అద్దంకి జగ్గారావు, పమిడి దినేష్, మాటూరి, శ్రీను ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అరుణ, మహాలక్ష్మి, వరలక్ష్మి, లావణ్య, ,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి క్రీడలు ప్రారంభం

విశాలాంధ్ర - కరప : కరప మండలం వేములవాడ గ్రామంలో పీపుల్స్, సేవ్, సర్వ్, హెల్ప్, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాంప్రదాయ సంక్రాంతి క్రీడలను ఎస్సై నౌడు రామకృష్ణ ప్రారంభించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ పోటీలు 12, 13, 14, తేదీలలో జరగనున్నాయని ట్రస్టు చైర్మన్ పాట్నీడి ప్రకాష్ తెలిపారు. వాలీబాల్, కబాడీ, పరుగు పందెం, స్పూన్అండ్ లెమన్, మ్యూజిక్ చైర్, బెలూన్స్ గేమ్, కో గేమ్, రంగవల్లి, మొదలగు ఆటలు జరగనున్నాయని ట్రస్ట్ చైర్మన్ పాట్నీడీ, ప్రకాష్ తెలిపారు. ఈ ఆటలలో ప్రతి ఆటలోనూ ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్, కమిడి, మంగాదేవి భీమశంకర్, కార్యదర్శి, పినిశెట్టి, వీరభద్రరావు, మహిళా పోలీస్, కసిరెడ్డి, నవరత్నం, జడ్జ్, నక్కదుర్గారాజు, కోఆర్డినేటర్స్ కొలగని అమ్మన్నా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యువత వివేకానందుని అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర - గణపవరం : అనునిత్యం సమాజ అభివృద్ధి , విద్యాభివృద్ధి కోసం అవిశ్రాంత కృషి చేస్తున్న రుద్రరాజు ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ సామాజిక వేత్త ,రైతు నాయకులు రుద్రరాజు వెంకట సూర్యనారాయణ రాజు(ఆర్ వి ఎస్ రాజు) సదా అభినందనీయులని శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. రుద్రరాజు ఫౌండేషన్, శ్రీ స్వామి వివేకానంద సేవా సంఘం ఆర్ విజయరామరాజు యూఎస్ఏ వార్షికంగా అందిస్తున్న యువత కోసం ప్రోత్సాహం-2023, 39వ జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి మధురాజు, మాదేటి సురేష్ కుమార్ శ్రేష్టి, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన పార్టీ అభివృద్ధికి నాగరాజు కృషి అభినందనీయం

విశాలాంధ్ర ఉండి: ఉండి నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధికి జుత్తిగ నాగరాజు చేస్తున్న కృషి అభినందనీయమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రశంసించారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం లో నేడు జరిగిన యువశక్తి భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన పవన్ కళ్యాణ్ ను ఉండి నియోజకవర్గ ఇన్చార్జి నాగరాజు కలిశారు. ఈ సందర్భంగా నాగరాజు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జుత్తిగ నాగరాజు హుండీ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉండి నియోజకవర్గంలో జనసైనికుల్లో నూతన ఉత్సాహం కలిగిందని పవన్ కళ్యాణ్ ప్రశంసించినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చినట్లు సూచించారు. జన సైనికులు నిరంతరం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడాలని కోరినట్లు తెలిపారు.

14, 15 తేదీల్లో జీ తెలుగు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-భీమవరం : జీ తెలుగు లో ఈ సంక్రాంతి పండుగకు మరింత వినోదాన్ని అందిస్తూ జనవరి 14 వ తేదీ ఉదయం 9 గంటలకు సంక్రాంతి సంబరాలు మొదటి భాగం ప్రసారం కానుందన్నారు . టీవీ స్టార్స్ లతో పాటు ఎనర్జిటిక్ యాంకర్లు రవి , శ్యామల తమ అద్భుతమైన యాంకరింగ్తో అలరించారని, అంతేకాకుండా కొన్ని ఆహ్లాదకరమైన గేమ్ లు ఉన్నాయన్నారు. ఆద్యంతం ఆకట్టుకునే కార్యక్రమాలు, జీ కుటుంబ సభ్యుల ఆటపాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాయన్నారు. సంక్రాంతి సంబరాలకు ప్రత్యేక అతిథిగా హాజరైన క్యూట్ బబ్లీ మృణాల్ ఠాకూర్ అందరి హృదయాలను గెలుచుకున్నారన్నారు. రెండో భాగం జనవరి 15 న సాయంత్రం 6 గంటలకు ప్రసారం అవుతుందని, సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ సంక్రాంతి సంబరాలు ఈ రెండో భాగంలో ఉంటాయన్నారు. ప్రేక్షకుల్లానే , ఆమె కూడా టీవీ స్టార్స్ యొక్క పర్ఫార్మెన్స్ లు వీక్షించారని, సంక్రాంతి సంబరాల్లో భాగంగా టీవీ స్టార్స్ ను రెండు టీమ్లుగా విభజించారని, ఈ రెండు టీమ్లకు హరిత, అన్నపూర్ణమ్మ లీడర్లుగా వ్యవహరించారన్నారు. ఈ రెండు టీమ్ల మధ్య డ్యాన్స్ పర్ ఫార్మెన్సు, ఆటలు, కుండ పగులగొట్టడం , సంక్రాంతి ప్రత్యేక భోజనం వంటి కార్యక్రమాలతో జీ తెలుగు సంక్రాంతి సంబరాలు ప్రేక్షకులకు సరికొత్త ఆనందాన్ని అందిస్తాయనడంలో సందేహం లేదని తెలిపారు.

ఎస్వీఎస్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - కిర్లంపూడి : కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో ఉన్న ఎస్వీఎస్ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించు కుని కళాశాల కరస్పాండెంట్, బావిశెట్టి శ్వేత, బావిశెట్టి వెంకట రమణ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ,, క్విజ్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, తోపాటు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమానికి జగ్గంపేట జగంపేట సిఐ సూరి అప్పారావును, కిర్లంపూడి ఎస్సై తిరుపతిరావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా సూరి అప్పారావు మాట్లాడుతూ స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కురుమళ్ళ ఆదినారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూర్నీడి రామకృష్ణ, కళాశాల సిబ్బంది కంద వెంకటరమణ, మాదాసు వెంకటేష్, శివశంకర్, ధరణి, శ్రీలక్ష్మి, సీత, కంప్యూటర్ సతీష్, పలువురు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

రావులపాలెంలో ఘనంగా వివేకానంద జయంతి

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెంలో గురువారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక స్వామి వివేకానంద యోగాశ్రమం యోగా గురువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రావులపాలెం, కొత్తపేట, అంబాజీపేట, అమలాపురం తదితర ప్రాంతాల్లో భిక్షాటనపై ఆధారపడి జీవిస్తున్న సుమారు 200 మందికి భోజనం పెట్టి, దుప్పట్లు పంపిణీ చేసారు. ప్లేట్లెట్స్ పడిపోయి అనారోగ్యంతో అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవరపల్లికి చెందిన గంటి యేసు రత్నానికి సంస్థ సభ్యులు పి దుర్గారావు, ఎం రాము, కే అనిల్, పి సురేష్ రక్తదానం చేసారు.

లారీలో మద్యం పట్టివేత

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : అక్రమంగా లారీ లో మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఈ బి సీఐ ఎస్ మణికంఠ రెడ్డి తెలిపారు. గురువారం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా అక్రమ మద్యం గుర్తించినట్లు తెలిపారు. లారీ డ్రైవర్ అయిన తలారి రాజు వరంగల్ నుండి కాకినాడకు వెళుతుండగా లారీలో 6 ఫుల్ మద్యం సీసాలు ఉన్నాయన్నారు. మద్యం ఖరీదు రూ.4,660లు ఉంటుందన్నారు. లారీని సీజ్ చేసి జంగారెడ్డిగూడెం ఎస్ ఇ బి స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

వివేకానంద బోధనలు యువత ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - కరప : కాకినాడ రూరల్ కరప మండలం కరప గ్రామంలో శ్రీ నక్క సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద 160వ జయంతి, వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బొండా సూర్యరావు పాల్గొని, స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బొండా సూర్యారావు మాట్లాడుతూ యువత వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం మాజీసర్పంచ్ తాతీలు జరిగింది. చిన్నారి వీరభద్రరావుగా గరగ జెమీలు శాఖ శ్రీనివాస్ యువత, పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి గ్రాసిమ్ ఇండస్ట్రీస్ సహకారం

విశాలాంధ్ర-అనపర్తి: నియోజకవర్గంలోని 4 గ్రామాల్లో గ్రాసిమ్ ఇండస్ట్రీస్ సహకారంతో రూ.1.60 కోట్లతో చేపట్టే కల్చరల్ యాక్టివిటీస్ బిల్డింగ్ నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ ప్రజలకు వివిధ అవసరాల కోసం ఉపయోగ పడతాయనే ఉద్దేశంతో వీటిని నిర్మించామని అన్నారు.గ్రామాల అభివృద్ధికి సహాయం అందిస్తున్న గ్రాసిమ్ ఇండస్ట్రీ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే సత్తి అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), గ్రాసిమ్ ఇండస్ట్రీస్ యూనిట్ హెడ్ కృష్ణన్, మురళి కృష్ణ, పార్టీ నేతలు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి,పోతుల ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ వారా కుమారి తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీవోను భోగిమంటలలో దహనం చేయండి

విశాలాంధ్ర - రాజమండ్రి : ఈనెల 14వ తేదీన భోగి మంటలలో చీకటి జీవో నెంబరు 1 కాపీలను తగలబెట్టే కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని, తద్వారా నిద్రపోతున్న ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని జీవో నెం.1 రద్దు పోరాట ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ముప్పాళ్ళ సుబ్బారావు పిలుపునిచ్చారు. ప్రజాస్వామిక విలువలను, రాజ్యాంగ హక్కులను, భావ వ్యక్తీకరణ హక్కులను హరించివేస్తూ, నియంతృత్వ విధానాలతో ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవో నెం.1ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ విజయవాడలో జరిగిన రాష్ట్ర రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించడమే కాకుండా, కార్యాచరణ కూడా రూపొందించినట్టు తెలిపారు.

చిరతపూడిలో జల జీవన్ మిషన్ ప్రారంభం

విశాలాంధ్ర - అంబాజీపేట : మండలంలోని చిరతపూడిలో సర్పంచ్ కోట బేబి రాణి అధ్యక్షతన గురువారం జల జీవన్ మిషన్‌కు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేబి రాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటిలోని ప్రతి వ్యక్తికి సుమారు 50లీటర్ల తాగు నీటిని కుళాయిల ద్వారా అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నాయన్నారు. నీటి విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ ప్రజలలో అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి నేతల నాగరాజు, నియోజక వర్గ కన్వీనర్లు చందు, భూపతి రమణ, సురేంద్ర, వార్డు మెంబర్లు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది, ఎఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వాలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శ్రీనివాసా ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి శోభ

విశాలాంధ్ర - కాట్రేనికోన : చెయ్యేరు శ్రీనివాసా స్వయం ప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి శోభ సంతరించుకుంది. గురువారం కళాశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలను అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం డిఎస్‌పి వై మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదనం ఉట్టిపడేలా సంస్కృతి, సాంప్రదాయాలు, మేళ వింపుతో జరుపుకునేది సంక్రాతి పండగని, ప్రస్తుత ఆధునిక సమాజంలో ఇటువంటి ఉత్సవాలు యువతను ఉత్తేజ భరితం చేస్తాయన్నారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి భోగి మంటలు చుట్టూ తిరుగుతూ పాడిన సంక్రాంతి లక్ష్మి పాటలతో కళాశాల ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి రత్న రాజు, కళాశాల పాలకవర్గం సభ్యులు రమేష్ రాజు, సందీప్‌లు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ టి రవికుమార్, డాక్టర్ సిహెచ్ వి రవిశంకర్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన ఆదిరెడ్డి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : స్థానిక 2వ డివిజన్‌లోని అద్దెపల్లి కాలనీ, గోపాల్ నగర్ పుంత ప్రాంతాల్లో జరుగుతున్న డ్రైనేజీ అభివృద్ధి పనులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్ష నాయకులుగా నిత్యం ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని వాటిని అధికారుల దృష్టికి తీసువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను దూరం చేయడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమన్నారు. స్థానిక టీడీపీ నాయకులు ఉప్పులూరి జానకి రామయ్య, పితాని కుటుంబరావు, మిస్కా జోగినాయుడు, సలాది ఆనంద్, మిస్కా రాము, వాసంశెట్టి వెంకటేశ్వరావు, పెరవలి శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్లా, నరసింహారావు, నందం చిరంజీవి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

ప్రజలతో మమేకమయ్యేందుకు 'గుడ్ మార్నింగ్ రాజమండ్రి'

విశాలాంధ్ర - రాజమండ్రి : ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు, వారితో స్నేహపూర్వకంగా ఉంటూ మనసు విప్పి మాట్లాడేందుకు చక్కని వేదిక 'గుడ్ మార్నింగ్ రాజమండ్రి' అని వైఎస్సార్ సీపీ ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డి నేటర్, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. గురువారం రాజమండ్రి నగరంలో 15 వార్డు నీళా జీయర్ హాస్పిటల్ డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన 'గుడ్ మార్నింగ్ రాజమండ్రి' కార్యక్రమంలో బోస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు వారాలుగా రాజమండ్రి ఎంపీ భరత్ నగరంలోని సమస్యలు తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరిస్తుండటం హర్షణీయమన్నారు. మున్సిపల్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని, ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరించడానికి వీలవుతోందని ఎంపీ భరత్ చెప్పారు.

ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర నూతన బిల్డింగ్ త్వరలో ప్రారంభం

విశాలాంధ్ర - గండేపల్లి : మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో నూతన భవన నిర్మాణం పూర్తి చేసుకుని, ఆసుపత్రి త్వరలో ప్రారంభోత్సవం జరుగుతుందని ఎంపీపీ చలగళ్ళ దొరబాబు అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ వైద్యాధికారిణి సౌమ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ చల్లగళ్ళ దొరబాబు పాల్గొని నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వారి అనారోగ్య పరిస్థితులను వెంటనే గుర్తించి సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రూత్తల లలిత, ఏవో, డాక్టర్ సౌమ్య, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

విశాలాంధ్ర - కాజులూరు : తెలుగు సాంప్రదాయాలను పరిరక్షించుకోవలసిన భాద్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని వైఎస్సార్సీపీ నేత, కాకినాడ వైఎస్సార్ జగనన్న హాస్పటల్, రమ్య హాస్పటల్స్ అధినేత డాక్టర్ పితాని అన్నవరం అన్నారు. కాజులూరు కోటీ హైస్కూల్లో గురువారం ఉపాధ్యాయులు ముందస్తు సంక్రాతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు తెలుగుసంస్కృతిని కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల బీసీసెల్ కన్వీనర్ గుబ్బల ఏసురాజు, రామచంద్రపురం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ దంగేటి అరుణ్కుమార్, గ్రామ ఉప సర్పంచ్ దండంగి చిన్నారావు, స్కూల్ అధినేత కె కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ యాళ్ళ కృష్ణారావు, గొల్లపాలెం పోలీస్టేషన్ ఎస్సై ఎం తులసీరామ్, పలువురు వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను హరించే జీవో 1 రద్దు చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసిన జీవో నెం.1 రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ జిల్లా, కాకినాడలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొబ్బిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ బాల భవన్ వద్ద నిరసన ధర్నా జరిగింది. ఈ నిరసన ధర్నాకు ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నెంబర్ వన్ జీవో వల్ల భావవ్యక్తీకరణస్వేచ్ఛను, నిరసన తెలియజేసే స్వేచ్ఛను, రాజ్యాంగ హక్కులను పూర్తిగా నిషేధిస్తూ నియంత్రత్వ పోకడలకు బాటలు వేస్తూ నల్ల జీవో తీసుకు వచ్చారని, ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజ లకు తీవ్రతర నష్టం వాటిల్లుతుందని అన్నారు. జీవో నెంబర్ వన్ తక్షణమే రద్దు చేయకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల, ప్రజాల ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణ ఉద్యమాలు చేపడతామని ప్రసాద్ అన్నారు. నిరసన అనంతరం జీవోలు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయ కులు పెద్దిరెడ్డి సత్యనారాయణ(పిఎస్), ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కాకినాడ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి కామిరెడ్డి బోడకొండ, బొబ్బిలి ఈశ్వరరావు, ప్రసాద్, చిన్న బాబు, బంగారు రాజేష్, వడ్డాది శ్రీనివాస్, కౌలు శీను, సింగంపల్లి రమణ, పిఎల్ రాజు, ఆర్టీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలులో : సభలు, సమావేశాలు, ర్యాలీలను నియంత్రిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.1ను రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నిడదవోలులో జీవో ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు గొంతు ఎత్తకుండా బ్రిటీష్ కాలం నాటి జీవోను తీసుకొచ్చి ప్రజాస్వామిక హక్కులను ముఖ్యమంత్రి కాలరాస్తున్నాడని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మాముడూరి నాగేంద్రవర ప్రసాద్, తూరుగోపు నాగేశ్వరరావు, కాకి అప్పల రాజు, బొచ్చా ముద్దుకృష్ణ, బండారు రాంబాబు, కాకి దుర్గా

ప్రసాద్, కారంకి వెంకటేశ్ బంగారు శ్రీహరి బంగారు జగ్గమ్మ, బంగారు లక్ష్మి దుర్గ, తూరుగోపు లక్ష్మి, కశింకోట నిర్మల, కొర్లపాటి సునీత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యువజన దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : స్వామి వివేకానంద జన్మదినోత్సవం సందర్భంగా గురువారం జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజా ట్యాంకు పార్కు ఆవరణలో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్, సెట్రాజ్, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ కే రమేష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శం అన్నారు. మానసిక ఒత్తిడిని సునాయాసంగా ఎదుర్కొని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు వివేకానందని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి కార్యదర్శి మహాలక్ష్మి మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం ఆదర్శప్రాయమని అన్నారు. సెట్రాజ్ అధికారి కే రామ్మూర్తి, సమితి సభ్యులు విశ్వనాథం, శర్మ తదితరులు పాల్గొన్నారు. తొలుత స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామకృష్ణ సేవా సమితి నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కమిషనర్ రమేష్ బహుమతులను అందజేసారు.

స్వామి వివేకానంద ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - కాకినాడ/కరప : కరప మండలం వేములవాడ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా పాట్నీడి ప్రకాష్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెల్త్ అవేర్ అధ్యక్షులు, తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సమయంలో ఇటువంటి ఆటల పోటీలు నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని ఈ ఆటలు పోటీల్లో యువత, బాలలు ఉత్సాహంగా పాల్గొనడం వల్ల గ్రామంలో పండగ వాతావరణం నెలకొందని అన్నారు. గురువారం స్వామి వివేకానంద జన్మదిన సందర్భంగా యువతకు స్వామి వివేకానంద గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో కరప ఎస్సై నవుడు రామకృష్ణ, కార్యదర్శి పినిశెట్టి వీరభద్రరావు, గ్రామ మహిళా పోలీస్ కసిరెడ్డి నూక రత్నం, కో ఆర్డినేటర్స్, కొలగాని అమ్మన్న, రమేష్, నక్క దుర్గ బాబు తదితరులకు పాల్గొన్నారు.

రహదారి భద్రత వారోత్సవాలు

విశాలాంధ్ర - అమలాపురం : ప్రస్తుత జనాభా యాంత్రిక జీవనాన్ని వెలుబుచ్చుతున్న తరుణంలో రహదారులపై ప్రయాణం అని వార్యం కావడంతో రోడ్డు భద్రత అత్యంత ప్రాధాన్యం సంతరించుకుందని జిల్లా రవాణా అధికారి ప్రతాప్ పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో రోడ్ సేఫ్టీ వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రోడ్డు ప్రమాదాలు-వాటి నివారణ" అనేది నేటి యాంత్రిక జీవనంలో కీలకంగా ఉందన్నారు. ముఖ్యంగా 25 నుండి 35 సం.ల వయస్సు వారు అత్యధి కంగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, దీని ప్రభావం, దేశ అభివృద్ధి జిడిపిపై పడుతుం దన్నారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ స్కిల్స్ పెంపొందించుకునేందుకు శిక్షణ పొంది రోడ్డు భద్రత, రోడ్డు పై అవగాహన తప్పనిసరిగా కల్గి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్ సేఫ్టీ స్వచ్ఛంద సేవా సంస్థ రీజినల్ చైర్మన్ అరిగెల వెంకటరామారావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కెఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి రేపటి విజయానికి నాంది

విశాలాంధ్ర - గోపాలపురం : క్రీడాకారులు ఓటమిని రేపటి విజయానికి నాందిగా భావించాలని ఎమ్మెల్యే తలారి వెంకటరావు సూచించారు. సంక్రాంతి సంబరాలు భాగంగా ఆర్ అండ్ ఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన మహిళల కబడ్డీ పోటీల ముగింపు సందర్భంగా విజేత టీం కృష్ణ జిల్లాకు చెందిన జట్టుకు ఫౌండేషన్ డైరెక్టర్ గంటా మధు కృష్ణ, కొవ్వూరు డిఎస్పి వర్మ చేతుల మీదుగా ట్రోఫిని రూ 50,000, ద్వితీయ స్థానంలో నిలిచిన గుంటూరు టీంకు 40000, తృతీయ స్థానంలో ప్రకాశం జట్టు కు 30,000 నాలుగో స్థానంలో విజయనగరం జట్లకు20000 అందించారు. అదేవిధంగా పురుషుల జట్టు కృష్ణాజిల్లా జట్టుకు 50 వేలు, ద్వితీ స్థానంలో గుంటూరు జిల్లా 40,000, తృతీయ స్థానం తూర్పుగోదావరి జిల్లా జట్టుకు 30,000, నాలుగో స్థానంలో నెల్లూరు జిల్లా జట్టుకు 20000 నగదు బహుమతితోపాటు కప్పు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే తలారి వెంకటరావు మాట్లాడుతూ ఆటలో గెలుపే ధ్యేయంగా ప్రతి క్రీడాకారుడు ఆడతాడని గెలుపు కొందరికే అని గుర్తు చేశారు.ప్రతి క్రీడాకారుడు నేటి వాటమిని తదుపరి విజయంగా భావించాలని తెలిపారు. విజేత టీమును,ఇతర టీం క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి రవీంద్ర, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ సీఐ ఏ శ్రీనివాసరావు, పిన్నమనేని చిన్న బాబు ఎస్కె ఖాదర్ వలీ, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - తాళ్ళపూడి: సంక్రాంతి సందర్భంగా మండలంలోని పంచాయతీ కార్యాలయాల్లో సిబ్బందికి ఆయా గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకవర్గం, అధికారుల ఆధ్వర్యంలో కొత్త దుస్తులు, బహుమతులను అందజేశారు. పెద్దేవం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు ఉప సర్పంచ్ తోట రామకృష్ణులు, వేగేశ్వరపురం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పరశురామారావు, కార్యదర్శి డి శ్రీనివాస్, గజ్జరం గ్రామపంచాయతీ సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు, కార్యదర్శి హేమంతి ఆధ్వర్యంలోను, నూతన వస్త్రాలతో పాటు నిత్యావసరాలు, నగదు అందచేశారు

పరంపర 2 ఆపాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : కాంట్రాక్ట్ కార్మికుల కడుపు కొట్టే కొంతమంది జేబులు నింపుకుంటున్న కలెక్షన్ల పరంపర టు ఆపాలని గుర్తింపు ఎన్నికలు వెంటనే జరగాలని తదితర డిమాండ్స్ కోరుతూ రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో 8 కార్మిక సంఘాల నేతలు గురువారం జిల్లా కలెక్టర్ మాధవి లతతో సుమారు మూడు గంటలపాటు చర్చించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా ఆమెకు వివరిస్తూ 31 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతల ఒప్పందం వెంటనే చేయాలని, చట్ట వ్యతిరేక నిరంకుశ పద్ధతులకు పాల్పడుతున్న రాజమండ్రి పేపర్ మిల్ యాజమాన్యం చర్యలను ఆపాలని గత మూడు సంవత్సరాలుగా లాభాలతో నడుస్తున్న పేపర్ మిల్లు కార్మికులకు వేతనాలు పెంచడంలో ఇబ్బందులు పెట్టడం చాలా దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు, యూనియన్ గౌర అధ్యక్షులు టి. అరుణ్, వివరిస్తూ పేపర్ మిల్లు యాజమాన్యం గత మూడు సంవత్సరాలుగా చేపడుతున్న నిరంకుశ విధానాలపై ఆమెకు వివరించారు. ఏఐటియుసి ఉపాధ్యక్షులు తాటిపాక మధు వివరిస్తూ మొత్తం పరిశ్రమలో కోర్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని నాన్ కోర్ విభాగంలో పనిచేస్తున్న సీనియర్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని మిగిలిన కాంట్రాక్ట్ కార్మికులకు సీనియార్టీ ప్రకారంగా వైట్ కార్డులు ఇవ్వాలని కోరారు.ఐ ఎన్ టి యు సి ,ఎఫ్ ఐ టి యుకార్మిక నాయకుడు శ్రీనివాస్ ,ఏఐటీయూసీ నాయకుడు జిపిరామారావు ,టి ఎన్ టి యు సి నాయకుడు సుబ్బారావు వివరిస్తూ కాంట్రాక్ట్ కార్మికులకు నెలసరిగా ప్రతి నేల ఐదో తేదీన ఇవ్వాలని మేనేజ్మెంట్ వారు అన్యాయంగా ఉద్యోగాల నుండి తొలగించిన పర్మినెంట్ సెక్యూరిటీ కార్మికులను తక్షణమే విధులలోకి తీసుకోవాలని వారు వివరించారు .

స్టాంప్స్ అమ్మకం దార్లపై విజిలెన్స్ దాడి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్. బి. బాగ్చి ఆదేశాల మేరకు ఎస్.పి. పి.వి.రవి కుమార్ పర్యవేక్షణలో విజిలెన్స్ అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు, రాజమహేంద్రవరం, రాజానగరం పరిధిలోగల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలోగల స్టాంప్ అమ్మకందార్లపై తనిఖీలు నిర్వహించగా మొత్తం 8 స్టాంప్ అమ్మకందార్లు స్టాంప్ ధరల కంటే అధిక ధరలకు అమ్మకం చేయుట గుర్తించి సదరు స్టాంప్ అమ్మకందార్లుకు సంబంధించిన రికారు సీజ్ చేసి తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత సబ్-రిజిస్ట్రార్ లకు అప్పగించారు. ఈ తనిఖిలలో డి. ఎస్. పి పి ముత్యాలనాయుడు, కార్యాలయ ఇన్స్పెక్టర్లు సత్యకిషోర్, రమేష్, శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, ఫారెస్ట్ రేంజ్ అధికారి వలి, జియాలజిస్ట్ లక్ష్మినారాయణ, తహసీల్దార్ విజయకుమార్, జూనియర్ అసిస్టెంట్ నరేష్, డి.ఇ.ఓ పవన్, కానిస్టేబుల్స్ కిశోర్, లోవరాజు, వలీ, వీరబాబు, ఈశ్వర్ , లోవకుమార్ పాల్గొన్నారు.

వివేకానంద రచనలు యువత చదవాలి

విశాలాంధ్ర - అంబాజీపేట : భారతీయ సనాతన ధర్మమే ప్రపంచ దేశాలకు దిక్సూచి అని చాటిన స్వామి వివేకానంద హిందూ మతాన్ని భారతదేశాన్ని సంరక్షించిన మహా జ్ఞాని, ఆధ్యాత్మిక శిఖరం అని ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ అమలాపురం అధ్యక్షులు, రోహిణి పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ డాక్టర్ విఎస్ఎన్ మూర్తి అన్నారు. గురువారం అంబాజీపేట కొర్లపాటివారి పాలెంలో భగవాన్ శ్రీ సత్యసాయి మందిరంలో జరిగిన అరిగెల

కృష్ణమూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 160 జయంతి సభ జరిగింది. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి డాక్టర్ విఎస్ఎన్ మూర్తి ప్రసంగించారు. సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు కవి, సామాజికవేత్త అరిగెల బలరామమూర్తి సభకు అధ్యక్షత వహించారు. స్వామి వివేకానందను ఒకయుగ పురుషుడిగా భావించాలని అన్నారు. స్వామి వివేకానంద మహోన్నత ప్రసంగాలు, రచనలు యువత చదవాలని ఆయన కోరారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త నల్లా నరసింహమూర్తి స్వామి వివేకానంద పై కవితలు చదివారు. ఈ కార్యక్రమంలో అరిగెల జమ్మి, అప్పన వీర వెంకట నాగేశ్వర రావు, తిరువూరి బాబా, నిట్టాల విజయసాయి, అడపా రాంబాబు, మంచాల శేషు, విశ్రాంత ఎంఈఓ సంసాని సత్యనారాయణమూర్తి, మంచాల వంశీ కృష్ణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకున్నది జగనన్నే

ఏపీఎస్ ఆర్టీసీ డిస్పెన్సరీ నూతన భవన ప్రారంభోత్సవ సభలో ఎంపీ భరత్

విశాలాంధ్ర - రాజమండ్రి : రాష్ట్రంలో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమాన్ని, వారి సమస్యలను పెద్ద మనసుతో అర్థం చేసుకున్నది సీఎం జగనన్న మాత్రమేనని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. గురువారం రాజమండ్రి నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఏపీఎస్ ఆర్టీసీ నూతన డిస్పెన్సరీ భవనాన్ని ఎంపీ భరత్ ప్రారంభించారు. ఎంపీ భరత్ మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగ ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి రెండిటినీ సమపాళ్ళలో ప్రజలకు అందజేస్తున్న జగన్మోహన్ రెడ్డిని నిండు మనసుతో ఆశీర్వదించాలని ఎంపీ భరత్ కోరారు. ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఉద్యోగులు సంతృప్తిగా, సంతోషంగా ఉంటేనే ఏ సంస్థ అయినా రాష్ట్రమైనా ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు, ఛైర్మన్ మల్లికార్జున రెడ్డి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ అప్పారావు, ఈడీ జీ వెంకటేశ్వరరావు, డీపీటీవో షర్మిళా అశోక్, రుడా ఛైర్పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, పాలిక శ్రీను, సంకిస భవానీ ప్రియ, ఎస్వీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎం నియంతృత్వ వైఖరి

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరావు నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని గ్రామ సర్పంచ్ మారిశెట్టి గంగాభవాని విలేకరుల సమావేశంలో ఆరోపించారు. స్కూల్ బిల్డింగ్ పడగొట్టే విషయంలో అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. దానికోసం ఆరా తీయడంతో ఈ మధ్యకాలంలో విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ట్యాబుల పంపిణీ చేసే విషయంలో తమకు ఎటువంటి సమాచారం తెలియజేయకుండా నియంతృత్వంగా పంపిణీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సంక్రాంతిని సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర - ఆలమూరు : సంక్రాంతిని సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని, కోడి పందాలు నిర్వహిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మని కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి, రావులపాలెం సిఐ రజిని కుమార్ హెచ్చరించారు. ఆలమూరు మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఎంపీటీసీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో కోడిపందాలు, జూదం, గుండాట, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. గ్రామ, మండల స్థాయి, కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు మాట్లాడుతూ గ్రామ సర్పంచుల దృష్టికి కోడి పందాలు, జూదం వంటి విషయాలు వస్తే తాము సహకరించబోమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి. లక్ష్మీపతి, ఎంపీడీవో కే జాన్ లింకన్, ఎస్సై ఎస్ శివప్రసాద్, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర- దేవరపల్లి : అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ మని గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. దేవరపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వం అడిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు. గ్రామంలో ప్రతి గడపగడపకు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ చైర్మన్ జి. జనార్ధన్ రావు ఎంపీపీ కేవీకే దుర్గారావు వైస్ ఎంపీపీ సాది సుబ్బారావు గ్రామ సర్పంచ్ దోనెల్లి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి ఆటల పోటీలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయములో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి నాతి బుజ్జి, మరియు సిబ్బంది స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయపు ఆవరణలో సంక్రాంతి మరియు యువజన దినోత్సవాలను ప్రారంభించి గ్రామ సచివాలయ సిబ్బందిచే ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఏపుగంటి వీర రాఘవులు, వాడపల్లి యంపిటిసి సభ్యులు, నాతి బుజ్జి, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డి శ్రీనివాస్, మండల విస్తరణాదికారి (పిఆర్ & ఆర్డి) పివి ప్రసాద రావు, మండల విద్యాశాఖాధికారి, టివి సురేంద్ర రెడ్డి, పరిపాలనాధికారి, గ్రామ సచివాలయ సిబ్బంది మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

ది జాంపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్

ప్రధాన కార్యాలయము :: జాంపేట, రాజమహేంద్రవరం

బంగారు ఆభరణముల బహిరంగ వేలం ప్రకటన

ఈ క్రింది ఖాతాదారులు బంగారు ఆభరణములను తనఖా పెట్టి బ్యాంకు యొక్క జాంపేట మరియు మోరంపూడి బ్రాంచీల నుండి ఋణములను పొందియున్నారు. గడువు తేదీ ముగిసిన మూడు నెలల తర్వాత కూడా వారు బకాయిలను తిరిగి చెల్లించియుండలేదు. గనుక ఖాతాలు నిరర్థక ఆస్తులుగా పరిగణించబడినవి. బాకీ కట్టవలసినదిగా నోటీసులు మరియు వేలం నోటీసులు బ్యాంకు వారు జారీ చేసినప్పటికీ వారి నుంచి ఎలాంటి స్పందన వచ్చియుండలేదు. అందువలన ది. **30-01-2023 తేదీన సాయంత్రం 4 గంటలకు** బ్యాంకు ప్రధాన కార్యాలయం, జాంపేట, రాజమహేంద్రవరం నందు ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే ప్రాతిపదికన ఆభరణములను బహిరంగ వేలంలో విక్రయించి బాకీలకు సర్దుబాటుచేయుటకు బ్యాంకు యొక్క పాలక మండలి వారు నిర్ణయించినారు. గనుక ఆసక్తి కలవారు **రూ.5000 లు** ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. ఇతర వివరములు కొరకు ఆయా బ్రాంచీల మేనేజర్లను సంప్రదించగలరు. వేలంలో వచ్చిన సొమ్ము జమచేసినప్పటికీ ఋణబకాయి మిగిలివున్న యెడల బ్యాంకు నిబంధనల ప్రకారము చట్టపరమైన చర్య తీసికోబడునని తెలియచేయడమైనది.

ఋణసంఖ్య	ఋణ గ్రహీత పేరు	ఋణం తేదీ	NPA తేదీ	బంగారం స్థూల బరువు (గ్రా)
JL 31448 జాంపేట	శ్రీ కర్రి జగదీశ్వరరెడ్డి, తండ్రి వరహారెడ్డి 74-9-9/1, ప్రకాష్‌నగర్, రాజమండ్రి	25.02.2022	30.06.2022	71
JL 31449 జాంపేట	శ్రీ కర్రి జగదీశ్వరరెడ్డి, తండ్రి వరహారెడ్డి 74-9-9/1, ప్రకాష్‌నగర్, రాజమండ్రి	25.02.2022	30.06.2022	8
JL 31455 జాంపేట	శ్రీ కర్రి జగదీశ్వరరెడ్డి, తండ్రి వరహారెడ్డి 74-9-9/1, ప్రకాష్‌నగర్, రాజమండ్రి	28.02.2022	30.06.2022	129
JL 13685 మోరంపూడి	శ్రీ పచ్చిమళ్ళ వెంకటరావు, తండ్రి వెంకన్న 52-9-3, రాజేంద్రనగర్, రాజమండ్రి	26.03.2020	26.06.2021	22.5
JL 14898 మోరంపూడి	శ్రీమతి కడియం రాణి, భర్త రాజారావు 10-7-16, రంగ్రీజుపేట, రాజమండ్రి	03.05.20221	03.10.2022	22.5
JL 15566 మోరంపూడి	శ్రీమతి కడియం రాణి, భర్త రాజారావు 10-7-16, రంగ్రీజుపేట, రాజమండ్రి	30.11.2021	03.10.2022	40

గమనిక : ఏ విధమైన కారణము చూపకనే వేలం వాయిదా వేయుటకు గాని, వేలం రద్దు చేయుటకుగాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు.

– ఇన్‌ఛార్జ్ సెక్రటరీ/సీఈ.ఓ.